క్లుప్తంగా

ఘనంగా జ్ఞానానంద కవి జయంతి వేడుకలు



నివాళులర్పిస్తున్న పెదపెంకి ప్రజలు

బలిజిపేట: జ్ఞానానంద కవి 108వ జయంతి వేడుకలను పెదపెంకి ఎస్సీ కాలనీలో బాబు జగ జ్జీవన్ యువజన సమాజం ఆధ్వర్యంలో బుధ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు పెద్దలు మాట్లాడుతూ జ్ఞానానంద కవి తెలుగు సాహిత్యంలో ఎన్నో రచనలు చేసి పద్మశ్రీ పుర స్కారం పొంది పెదపెంకి గ్రామానికి దేశంలోనే గుర్తింపు తెచ్చిన మహానుభావుడని కొనియా డారు. అటువంటి గొప్పవారిని స్మరించుకోవడం ఎంతో గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎన్.పాపారావు, పాస్టర్ పి.లేవి, ఈర్ల సంజీవినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

పార్వతీపురం: పార్వతీపురం ఐటీడీఏ పరిధిలో గల గిరిజన గురుకుల రెసిడెన్షియల్ కళాశాలల్లో 2025–26 విద్యాసంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశా నికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ పీఓ అశుతోష్ శ్రీవాస్తవ బుధవారం ఒక ప్రక టనలో తెలిపారు. భద్రగిరి (బాలురు), భద్ర గిరి(బాలికలు), పి.కోనవలస (బాలురు), పి.కోనవలస (బాలికలు) గురుకుల కళాశాలల ప్రిన్సిపాల్స్‌ను గానీ, ఐటీడీఏ కార్యాలయంలో గానీ సంప్రదించాలని సూచించారు. ఆయా కళాశాలల్లో ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసీ, సీఈసీ గ్రూపుల్లో సీట్లు ఉన్నట్లు తెలిపారు.

సూచికను సరి చేయండి



కింద పడి ఉన్న మలుపును తెలిపేందుకు ఏర్పాటు చేసిన సూచిక

పార్వతీపురం రూరల్: మండలంలోని ములగ గ్రామానికి వెళ్లేందుకు ఉన్న రహదారి మలుపు వద్ద మలుపును గుర్తించేందుకు ఏర్పాటు చేసిన సూచిక చాలా రోజులుగా కింద పడి ఉంది. దీం తో వాహన చోదకులు, ములగ గ్రామ ప్రజలు సూచికను సరైన రీతిలో ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే మరికొన్ని మలుపుల వద్ద సం బంధిత అధికారులు సూచికలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

రాజీయే రాజమార్గం



అవగాహన కల్పిస్తున్న లోక్ అదాలత్ సభ్యుడు టి.జోగారావు

పార్వతీపురంటౌన్: కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను మధ్యవర్తిత్వం ద్వారా రాజీ చేసుకోవ డమే రాజమార్గమని సీనియర్ న్యాయవాది, లోక్ అదాలత్ సభ్యుడు టి.జోగారావు అన్నారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, కక్షిదారులు, ప్రజలకు అవగాహన కోసం మధ్యవర్తిత్వం–దేశం కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కక్షిదారుల మధ్య నెల కొన్న వివాదాలను సామరస్యంగా పరిష్కరించ డానికి రాజీయే ప్రత్యామ్నాయ మార్గమని వివ రించారు. ఈ సందర్భంగా మధ్యవర్తిత్వానికి సంబంధించి కరపత్రాలు, బ్యానర్లను ఏర్పాటు చేశారు. ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వలంటీర్లు మధ్యవర్తిత్వంపై ప్రజలకు అవ గాహన కలిగించారు. కార్యక్రమంలో పార్వ తీపురం మండల న్యాయ సేవా కమిటీ న్యాయ వాదులు, పారాలీగల్ వలంటీర్లు జి.వెంకట రావు, న్యాయవాదులు, లీగల్ సర్వీసెస్ సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల గదుల నిర్మాణం పూర్తి చేయండి



అసంపూర్తిగా నిలిచిన తరగతి గదుల నిర్మాణం

పార్వతీపురం రూరల్: మండలంలోని ఎన్.ము లగ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో గత ప్రభుత్వం రెండో విడత నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా అదనపు తరగతుల గదు లు నిర్మాణం ప్రారంభించి దాదాపు 80శాతం పను లు పూర్తి చేసింది. అయితే ఈలోగా ఎన్నికలు రావ డంతో పనులు మధ్యలో నిలిచిపోయాయి. ఎన్ని కల అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మిగిలి ఉన్న 20శాతం పనులపై దృష్టి సా రించకపోవడంతో విద్యార్థులకు తరగతుల నిర్వ హణకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని విద్యార్థులు తల్లిదండ్రులు పేర్కొన్నారు. పాఠశాల లో తరగతి గదుల నిర్మాణంతో పాటు లైబ్రరీ ఏర్పాటు చేయాల్సి ఉందని, టాయిలెట్లకు సంబం ధించిన మెట్ల నిర్మాణంతో పాటు మరికొన్ని మౌలి క సదుపాయాలకు సంబంధించిన పనులు పూర్తి చేయాల్సి ఉందని, సంబంధిత విద్యాశాఖ అధికా రులు చొరవ తీసుకుని అసంపూర్తిగా ఉన్న తరగతి గదుల నిర్మాణం పూర్తి చేయాలని కోరారు.

హామీలు నెరవేర్చేది ఎప్పుడు?

- మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర

సాలూరు రూరల్:

ఎన్నికల సమయంలో సాలూరు నియోజకవ ర్గంలోని గిరిజనులకు ఇచ్చిన హామీలను గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి ఎప్పుడు నెరవేరుస్తారని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర ప్రశ్నిం చారు. ఈ మేరకు బుధవారం ఆయన మండలం లోని తుండ పంచాయతీలో తుండ, జగ్గుదొరవల తదితర గ్రామాల్లో బాబుష్యూరిటీ మోసం గ్యారం టీ ప్రచార కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో గిరిజనులకు ప్రత్యేక డీఎస్సీ, జీఓ నం బర్ 3,షెడ్యూల్డ్ ప్రాంతంగా మారుస్తామని హామీలు ఇచ్చారన్నారు. అలాగే ఆమె ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు జగ్గుదొర వలస గ్రామస్తులు షెడ్యూల్డ్ ఏరియా కోసం చేపట్టి 1000 రోజులు నిరాహారదీ



తుండ గ్రామంలో ప్రచారంలో పాల్గొన్న మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర, కార్యకర్తలు, ప్రజలు

క్షల శిబిరానికి వచ్చి తమ ప్రభుత్వం వచ్చిన వెం టనే షెడ్యూల్డ్ గ్రామాల సమస్యను పరిష్కరిస్తా మని చెప్పి అధికారం వచ్చి 13 నెలలైనా ఇంతవ రకు పట్టించుకోలేదని విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో గిరిజనులకు పోడుప ట్టాలు ఇచ్చిన వెంటనే రైతుభరోసా ఇవ్వడమే కాకుండా బ్యాంకుల్లో రుణాలు కూడా వచ్చే విధం గా చర్యలు తీసుకున్నారన్నారు. అయితే ఇప్పుడు గిరిజనుల పట్టాలకు కూటమి పాలనలో విలువలే కుండా పోయిందన్నారు. రైతుభరోసా ఎలాగూ ఇవ్వడం లేదు. కనీసం బ్యాంకుల్లో రుణాలు కూడా ఇవ్వకుండా ప్రభుత్వం నిలుపుదల చేయడం విచారకరమన్నారు. గిరిజనులకు స్పెషల్ డీఎస్సీ ఇస్తామని మంత్రి ఇచ్చిన హామీ ఎప్పుడు నెరవేరు స్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా నిరుద్యోగ భృతి ఇవ్వడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని చెప్పి ఇప్పుడు రాష్ట్రం అప్పులు పాలైందని కల్లబొల్లి కబుర్లు చెప్పడం రాష్ట్ర ప్రజల దురదృష్టమన్నారు.

డోలీ మోతలు అబద్దపు రాతలా?

ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు డోలీ మోతలు లేకుం డా చర్యలు చేపడతామని చెప్పిన గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి నియోజకవర్గంలోని డోలీ మోతలు తరచూ పత్రికల్లో వస్తుంటే ఆ రాతలు అబద్ధపు రాతలు అని అనడం విచారకరమని రాజన్నదొర అన్నారు. ఇటీవల ఎగువకాసాయివ లస నుంచి ఆశవర్కర్‌ను డోలీలో తీసుకురావడం సాక్షి పత్రికతో పాటు మిగిలిన పత్రికల్లో కూడా ప్రచురితమైందన్నారు. అలాగే కొదమ పంచాయతీ కుంజపాక నిండు గర్భిణిని డోలీలో ఏరియా ఆస్ప త్రికి తీసుకురావడం అన్ని పత్రికల్లో వచ్చిన విష యాన్ని గుర్తు చేశారు. అయితే సాక్షి పత్రికలో డోలీ మోతలు తప్పుడు వార్తలు అనడం మంత్రి అబద్ధాల ప్రచారానికి నిదర్శనమన్నారు. కార్యక్ర మంలో తుండ సర్పంచ్ సీదరపు నూకయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకుడు దండి శ్రీను పార్టీ మండల అధ్యక్షుడు సువ్వాడ భరత్ శ్రీనివాస్, సువ్వాడ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నాయకులు, కార్యకర్తలకు అండగా పార్టీ



రామినాయుడు కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న అరకు ఎంపీ గుమ్మ తనూజా రాణి, మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు

- అరకు ఎంపీ గుమ్మ తనూజా రాణి

పార్వతీపురం రూరల్: వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుం దని అరకు ఎంపీ డాక్టర్ గుమ్మ తనూజా రాణి అన్నారు. ఈ మేరకు బుధవారం పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు, పార్టీ స్థానిక నాయకులతో కలిసి పార్వతీపురం మండ లంలో ఇటీవల మృతి చెందిన కృష్ణపల్లి సర్పంచ్ బోను రామినాయుడు పెద్దకర్మ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ నాయుడు కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ మొదటినుంచి పార్టీలో ఉండి పార్టీ బలోపేతానికి కృషిచేసిన నాయకులు, కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా నిలబడుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏపీ టిడ్కో మాజీ చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్, పార్టీ మండల అధ్య క్షుడు బొమ్మి రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొం డపల్లి బాలకృష్ణ, ఎంపీపీ మజ్జి శోభారాణి, వైస్ ఎంపీపీ బి.రవికుమార్, సిద్ధా జగన్నాథం, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కొండపల్లి రుక్మిణి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్‌లు, పార్టీ సీనియర్ నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.

కౌన్సిలర్ కుటుంబానికి పరామర్శ

పార్వతీపురం టౌన్: స్థానిక 15వ వార్డు వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ చీకటి అనూరాధ కుటుంబాన్ని మాజీ శాసనసభ్యుడు అలజంగి జోగారావుతో కలిసి అరకు ఎంపీ గుమ్మా తనూజారాణి బుధ వారం పరామర్శించారు. ఇటీవల కౌన్సిలర్ మామయ్య స్వర్గస్థులైన విషయం తెలుసుకుని విచారం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజే శారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కొండపల్లి రుక్మిణి, వార్డు కౌన్సిలర్‌లు సంగం రెడ్డి లక్ష్మీపార్వతి, సువ్వాడ లావణ్య, ఎంపీపీ మజ్జి శోభారాణి, సర్పంచ్ పెండా స్రవంతి, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భారీగా పడిపోయిన చికెన్ ధర

పార్వతీపురం: మాంసాహార ప్రియులకు పండగ. చికెన్ ధర గణనీయంగా తగ్గింది. జిల్లాలో డ్రెస్డ్ కోడి మాంసం రూ.130లు, స్కిన్‌లెస్ రూ.150కి విక్రయి స్తున్నారు. ఆదివారం వచ్చిందంటే చికెన్ ముక్క లేనిదే చాలామందికి ముద్ద దిగదు. పిల్లల దగ్గరనుం చి పెద్దవారికి వరకు ఎక్కువగా చికెన్ మాంసాన్ని ఇష్టపడతారు. ప్రోటీన్ శాతం ఎక్కువగా ఉంటుం దని వైద్యులు సైతం మేక మాంసం కంటే కోడి మాం సం మంచిదని చెబుతున్నారు. ధర కూడా మేక మాంసం కంటే తక్కువ ఉండడంతో చాలామంది ఇళ్లలో చికెన్‌కే ప్రాధాన్యమిస్తున్నారు. ఉత్పత్తి పెరగ డమో లేక ఎగుమతులు తగ్గడమో నిర్దిష్టంగా తెలియకపోయినా చికెన్ ధరలు తగ్గడంతో మాంసా హర ప్రియులకు పండగలా ఉంది. కాగా చికెన్ ధర లు తగ్గినప్పటికీ వాటితో తయారుచేసే బిర్యానీలు,



పట్టణ శివారులో ఉన్న పౌల్ట్రీ కోళ్లు

చికెన్ కూరల ధరలు మాత్రం హోటల్స్, రెస్టారెంట్ లలో యథాతథంగానే ఉండడంతో వినియోగదారు లకు ధరల వాత తప్పడంలేదు. పార్వతీపురం పట్టణంలో ఉన్న దాదాపు 15 షాపులలో ఆదివారం ఒక్కరోజే సుమారు రెండు వేల కిలోల చికెన్ అమ్ము డవుతున్నట్లు వ్యాపారులు పేర్కొంటున్నారు.

టిడ్కో గృహాల సందర్శన

సాలూరు: పట్టణంలోని టిడ్కో గృహాలను టిడ్కో చైర్మన్ వి.అజయ్‌కుమార్ బుధవారం సందర్శిం చారు. గృహాల వద్ద నిర్మితమవుతున్న మురుగు నీటి శుద్ధి ప్లాంట్‌ను తనిఖీ చేశారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడారు. అన్ని సౌకర్యాలు ఉండేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని త్వరలోనే గృ హాలను లబ్ధిదారులకు ఇవ్వడానికి చర్యలు తీసు కుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాలకొం డ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, తూర్పుకాపు కార్పొరేషన్ చైర్‌పర్సన్ పి.యశస్వి, టిడ్కో ఉప కార్యనిర్వాహక ఇంజినీరు శశిధర్ పాల్గొన్నారు.

టీకాలను గడువు దాటక ముందే పూర్తి చేయాలి

- జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.పి.జగన్‌మోహన్

పార్వతీపురం రూరల్: పిల్లలకు షెడ్యూల్ ప్రకా రం వ్యాధినిరోధక టీకాలను వేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి. జగన్‌మోహన్ రావు వైద్యసిబ్బందికి సూచించారు. ఈ మేరకు మండలంలోని కృష్ణపల్లి గ్రామంలో జరుగుతున్న టీకా కార్యక్రమాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. వ్యాక్సిన్ వైల్స్‌ను పరిశీలించి ఉపయోగిం చిన తేదీలను నమోదు చేయాలని చెప్పారు. ఎం తమందికి టీకాలు వేశారో చూసి వాటి గడువు తేదీలను పరిశీలించారు. పిల్లలకు సకాలంలో నిర్దే శించిన టీకాలను గడువు దాటక ముందే పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎపిడ మాలజిస్ట్ డా.కౌశిక్, డెమో సన్యాసిరావు, వైద్య సిబ్బంది శిరీష, నిర్మల, అంగన్వాడీ సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పొగాకుతో దుష్ప్రభావాలను వివరించాలి

- ఐటీడీఏ పీఓ అశుతోష్ శ్రీవాస్తవ

పార్వతీపురం: పొగాకు వినియోగం వల్ల ఆరోగ్యం పై చూపే దుష్ప్రభావాలను ప్రజలకు వివరిం చాలని పార్వతీపురం ఐటీడీఏ పీఓ అశుతోష్ శ్రీవాస్తవ అన్నారు. పొగాకు నియంత్రణ మాసోత్సవం కార్యక్రమంలో భాగంగా పొగాకుకు వ్యతిరేకంగా బుధవారం ఐటీడీఏలో ప్రచార కార్య క్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఇందులో భాగంగా ఐటీడీఏలో ఏర్పాటుచేసిన బ్యానర్‌పై ముందుగా పీఓ సంతకం చేసి అందరికీ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చు కోవాలని హితవు పలికారు. ప్రస్తుత జీవన విధా నంలో పొగాకు వినియోగాన్ని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సిగరెట్, బీడీ, చుట్ట, ఖైనీ, గుట్కా తదితర వస్తువుల వినియోగం తో ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నార



పొగాకు నియంత్రణపై ప్రతిజ్ఞ చేస్తున్న ఐటీడీఏ పీఓ అశుతోష్ శ్రీవాస్తవ తదితరులు

న్నారు.

పొగాకును నియంత్రించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనం తరం అందరి చేత పొగాకు వ్యతిరేక ప్రతిజ్ఞ చేయిం చారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డా.కే వీఎస్ పద్మావతి, ఎన్‌సీడీ జిల్లా ప్రోగ్రాం అధికారి టి.జగన్‌మోహన్‌రావు, ఐసీడీఎస్ పీడీ టి.కనక దుర్గ, ప్రోగ్రాం అధికారులు డా.రఘు కుమార్, డా.కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ మలవిసర్జన హానికరం

సీతానగరం: మండలంలోని గ్రామాల్లో బహిరంగ స్థలాల్లో మలవిసర్జన చేయడం వల్ల ప్రజల ఆరోగ్యానికి హానికరమని, ప్రజారోగ్యం పట్ల కార్య దర్శులు ప్రజలను చైతన్య పర్చాలని ఎంపీడీఓ ఎం ఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు గ్రామాల్లో ప్రారంభించిన పారిశుద్ధ్య పక్షోత్సవాల్లో భాగంగా బుధవారం గుచ్చిమి, కె.సీతారాంపురంలో పను లను డిప్యూటీ ఎంపీడీఓ కె.కుమారవర్మతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కె.సీతారాంపురంలో మాట్లాడుతూ ఇళ్లలో నిర్మించు కున్న వ్యక్తిగత మరుగుదొడ్లను వినియోగించాలని సూచించారు. ఇంటి ముందు–వెనుక స్థలాల్లో నిర్మించుకున్న మరుగుదొడ్లను గృహోపకరణాలు భద్ర పర్చుకునేందుకు వినియోగించడం దురదృష్ట కరమన్నారు. బహిరంగ మల విసర్జనను నిర్మూలిం చడానికి ప్రజాప్రతినిధుల సహకారంతో పం



మాట్లాడుతున్న ఎంపీడీఓ ఎంఎల్ఎన్ ప్రసాద్

చాయతీ కార్యదర్శులంతా ప్రజలను చైతన్య పర్చా లని కోరారు. అలాగే అన్ని గ్రామాల్లో పారిశుధ్య పనులు చేయించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో ఆయాగ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఇంజినీరింగ్ సహాయ కులు పాల్గొన్నారు.

వన్‌స్టాప్ సెంటర్‌ను సందర్శించిన ఏఎస్పీ

పార్వతీపురం టౌన్: జిల్లా కేంద్రంలో గల వన్ స్టాప్ సెంటర్‌ను ఏఎస్పీ అంకిత సురానా, జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని రికార్డులు తనిఖీ చేశారు. వన్ స్టాప్ సెంటర్ అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సంబంధిత రికార్డులను పరిశీలించి పోస్కో బాధితురాలికి వన్ స్టాప్ కేంద్రం అందిస్తున్న సేవల వివరాలు తెలుసు కున్నారు. వన్‌స్టాప్ కేంద్రానికి వచ్చే బాధితులకు ఇచ్చిన షెల్టర్ వివరాలు, పోస్కో కింద అందిన నష్టపరిహారం వివరాలు, ఇప్పటివరకు ఎంతమం దికి అందించింది తెలుసుకున్నారు. కేంద్రం నుంచి ఇప్పటి వరకు అందించిన సేవల పట్ల సంతప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో జన సందోహం ఉండే ప్రాంతాల్లో తల్లి పాలు ఇచ్చుకునేందుకు గదుల ఏర్పాటు గురించి ఆరా తీశారు. అన్ని ప్రభుత్వ ప్రైవేట్ సంస్థల్లో ఇవి ఏర్పాటు చేసేలా చూడాలని



వన్‌స్టాప్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏఎస్పీ అంకిత సురానా

చెప్పారు. భార్యాభర్తల మధ్య గొడవలకు కొత్త పద్ధ తుల ద్వారా కౌన్సెలింగ్ చేసి వారిని కలిసి ఉండేలా చేయాలన్నారు. కొత్తగా నిర్మాణం చేయడానికి కేటాయించిన వన్ స్టాప్ సెంటర్ స్థలం గురించి అడిగి వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశిం చారు. కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారత అధికారి డా.టి కనకదుర్గ పాల్గొన్నారు.

చదువుతో పాటు వృత్తి విద్య మెరుగుపరుచుకోవాలి

పార్వతీపురం రూరల్:

ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతో పాటు వృత్తి విద్య నైపుణ్యంపై మరింత దృష్టి సారించాలని మండలంలోని పెదబొండపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు గౌరి అన్నారు. ఈ మేరకు బుధవారం పాఠశాలలో ప్రపంచ యువత నైపుణ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పలు సూచనలు చేస్తూ విద్యార్థులకు ఆసక్తి గల రం గంలో రాణించేందుకు నైపుణ్య శిక్షణ ఎంతో దోహద పడుతుందని, ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో ప్రతి ఆధునిక పరికరంపై అవగాహన పరుచు



యువత నైపుణ్యత దినోత్సవంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

కోవడం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో వృ త్తి విద్యా బోధకుడు గంజి ప్రేమ్‌కుమార్, స్టాఫ్ సెక్ర టరీ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జోగింపేట పాఠశాలలో బోధకుల కొరత


సీతానగరం: మండలంలోని జోగింపేట గ్రామంలో ఉన్న గిరిజన ప్రతిభ (స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్) పాఠ శాలకు అవసరమైనంత విద్యార్థులున్నా సిబ్బంది కొరత వెంటాడుతుంటే పట్టించుకున్న దాఖలాలు లేవు. ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో ఉన్న గిరిజన కుటుం బాల్లో విద్యాకుసుమాలను తయారు చేయాలన్న సంకల్పంతో జోగింపేట కేంద్రంగా ఎస్ఓఈ పాఠ శాలను దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కోట్లాది రూపాయలతో భవనాలను ఏర్పాటు చేశారు. ఇక్కడి నుంచి వందలాదిమంది విద్యార్థులు డాక్టర్లు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, ఉపా ధ్యాయులుగా స్థిరపడ్డారు. 315 మంది విద్యార్థు లకు బోధనకు అవసరమైన వనరులున్నప్పటికీ ఇం తవరకూ 299 మంది విద్యార్థులున్నారు. ఇక్కడ రెగ్యులర్ ఉపాధ్యాయులు లేక పోవడంతో కాం ట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానంతో విధులు నిర్వహి



జోగింపేట స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్

స్తున్నారు. ఈ పాఠశాలకు 18 మంది ఉపాధ్యాయు లు కావలసి ఉండగా అందులో రెగ్యులర్ ఐదు గురు పని చేస్తుండగా 13 మంది ఉపాధ్యాయులు కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానంలో విధులు నిర్వహిస్తున్నారు. విద్యాభివృద్ధికి తోడ్పడతామని ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలని విద్యా ర్థుల పేరెంట్స్ కోరుతున్నారు.

విద్యాబోధనకు అవసరమైన వనరులు



జోగింపేట ఎస్ఓఈ పాఠశాలలో విద్యాబోధనకు, విద్యార్థులకు అవసర మైన వసతులున్నాయి. ఎస్ఓఈ ఉపాధ్యాలయాన్ని ఆనుకుని ఉన్న హైవే రోడ్డు, సమీపంలో ట్రైన్ సౌకర్యం ఉన్నందున పేరెంట్స్ తమ పిల్లల యోగక్షేమాలు తెలుసుకునేందుకు అనుకూలంగా ఉంది. ఆహ్లాదకరమైప వాతావరణంలో జోగింపేట ఎస్ఓఈ పాఠశాల ఉంది. సిబ్బంది కొరత నివారణకు ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించాం. – ధర్మరాజు, ప్రిన్సిపాల్, స్కూల్‌ఆఫ్ ఎక్సలెన్స్, జోగింపేట

విధుల్లో పంచాయతీ కార్యదర్శులు

సీతానగరం: మండలం నుంచి ఇటీవల బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యద ర్శుల స్థానంలో వివిధ మండలాలనుంచి వచ్చిన పంచాయతీ కార్యదర్శులు విధుల్లో చేరి పారిశుద్ధ్య పక్షోత్సవాల్లో పాల్గొన్నారని డిప్యూటీ ఎంపీడీఓ కె.కుమా రవర్మ తెలిపారు. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధ వారం ఆయన మాట్లాడుతూ వివిధ మండలాల నుంచి వచ్చి పంచాయతీ కార్య దర్శులుగా విధుల్లో చేరినప్పటికీ కొంతమంది బదిలీ అయిన కార్యదర్శులు చార్జ్ అప్పగించక పోవడంతో ఇబ్బందులు వస్తున్నాయని నూతనంగా బాధ్య తలు స్వీకరించిన కార్యదర్శులు అంటున్నారన్నారు. రెండు రోజుల్లో రికార్డులు అప్పగించని పంచాయతీ కార్యదర్శులకు చార్జి మెమోలు ఇవ్వాలని ఉన్నతాధి కారుల నుంచి ఒత్తిడి వస్తోందన్నారు. నూతన కార్యదర్శులకు బదిలీ అయిన కార్యదర్శులు చార్జి అప్పగించాలని కోరారు.

కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సస్పెన్షన్ రద్దు చేయాలి

పార్వతీపురం టౌన్: సాలూరు మండలం కరసవలస కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మురళీమోహన్ రావు కోరారు. మూడు నెలల క్రితం మంత్రి విజిట్ చేసిన సందర్భంలో జరిగిన సంఘటన ఆధారంగా ఇప్పుడు సస్పెన్షన్ విధించడం అన్యాయమన్నారు.అన్నం సరిగా ఉడక లేదన్న నెపంతో ప్రిన్సిపాల్‌ను సస్పెన్షన్ చేయడం సరికాదన్నారు. ఉపాధి కోసం ఉద్యోగంలో చేరిన కాంట్రాక్ట్ ఉద్యోగులపై ప్రతాపం చూపెట్టడం దారుణమన్నారు. సస్పెన్షన్ వల్ల ఆమె కుటుంబం రోడ్డున పడిందని, కావున వెం టనే సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్‌ను కోరుతున్నామన్నారు.

విశాఖ కేజీహెచ్‌కు ఆడబిడ్డ తరలింపు

సాలూరు: 'మంత్రి ఇలాకాలో ఆగని డోలీమోతలు' శీర్షికన సాక్షిలో బుధవారం ప్రచురితమైన కథనంపై జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డా.భాస్కరరావు స్పందిం చారు.ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. డోలీలో తీసుకువచ్చిన గిరిజన గర్భిణి కొండతామర సుందరమ్మ ఆడబిడ్డకు జన్మనిచ్చిందని తెలిపారు. సుందరమ్మ ఆరోగ్యంగానే ఉన్న ప్పటికీ బిడ్డ ముఖంపై వాపు, తక్కువ శబ్దంతో ఏడవడం గమనించి సాలూరు ఏరియా ఆస్పత్రి నుంచి విజయనగరం ఘోషాఆస్పత్రికి తరలించారన్నారు. ఆపై బిడ్డను విశాఖపట్నం కేజీహెచ్‌కు తర లించాలని వైద్యులు సూచించినట్లు తెలిపారు. కుటుంబసభ్యులు తల్లిని విశా ఖపట్నం పంపించేందుకు నిరాకరించగా కేవలం బిడ్డను మాత్రమే విశాఖ కేజీహెచ్‌కు 108 ద్వారా పంపించినట్లు తెలిపారు. ప్రస్తుతం తల్లి ఆరోగ్యం నిల కడగా ఉందని, తల్లీబిడ్డల బంధం కోసం తల్లిని కూడా విశాఖకు తరలించాలని వైద్యులు సూచిస్తున్నారని వివరించారు.

నేడు గిరిజన చట్టాలపై అవగాహన సదస్సు

పార్వతీపురం: పార్వతీపురంలోని ఐటీడీఏ గిరిమిత్ర సమావేశ మందిరంలో గిరిజన చట్టాలపై అవగాహన సదస్సును గురువారం నిర్వహించనున్నట్లు ఐటీ డీఏ పీఓ అశుతోష్ శ్రీవాస్తవ బుధవారం తెలిపారు. ఉదయం 10.30 గంటలకు నిర్వహించే ఈ సదస్సుకు రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ సంచాలకురాలు ఎస్.భార్గవి హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ఈ సదస్సుకు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాలు, గిరిజన సంఘాలు, న్యాయవాదులు, ఎన్‌జీఓలు, ఇత రులు హాజరు కావాలని పిలుపునిచ్చారు.